# జయమంగళం..నిత్య శుభ మంగళం

## రెండవ రోజు గాయత్రీ అలంకారంలో ఉజ్జయినీ మహాకాళి మంగళగౌరీదేవిగా కట్టమైసమ్మ



మంగళగౌరీ దేవిగా దర్శనమిచ్చిన కట్టమైసమ్మ అమ్మవారు



గాయత్రీదేవి అలంకారంలో శ్రీఉజ్జయినీ మహాకాళీ



**బేగంపేట, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు మంగళవారం శ్రీ గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చారు. అమ్మ వారిని సినీ నటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ మిగతా 2లో

హైదరాబాద్ వార్త



# జిఎస్‌టి తగ్గినా తగ్గేదేలె



## వ్యాపారుల లీలలతో దిగిరాని నిత్యవసర వస్తువుల ధరలు
## పాతస్టాకుపై కొత్త జిఎస్టీ రాదంటూ కహానీ
## జాడలేని పర్యవేక్షణాధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ తగ్గించినప్పటికి కొన్ని సూపర్ మార్కెట్‌లతో పాటు కొన్ని చిన్నచిన్న షాపులు కూడా వాటిని అమలుచేయడం లేదు. ప్రతి షాపులోను కొత్తజీఎస్టీ రేట్లు అమలుచేస్తున్నట్లు నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారీచేస్తున్నా వ్యాపారులు ఇవేమీ పట్టించుకోవడంలేదు. ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే ఇప్పుడు విక్రయిస్తున్నవి పాత వస్తువులే కదాని కూల్‌గా చెబుతున్నారు. ఈనెల 22వ తేదీ నుంచి జీఎస్టీ తగ్గింపుపాత స్టాకుపైనా కొత్త జిఎస్టీ ప్రయోజనాలు వినియోగదారులకు అందచేయాలని కేంద్ర ఆర్థికశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. అయినా కూడా వినియోగదారులకు ఈ మేరకు జిఎస్టీ హేతుబద్ధీకరణ ప్రయోజనాలు అందడంలేదు. ఇప్పటికే కేంద్ర ఆహార వినియోగదారుల మంత్రిత్వశాఖకు జీఎస్టీ రేట్ల అమలులో జాప్యం పట్ల వందలకొద్దీ ఫిర్యాదులు అందినట్లు సమాచారం. రాష్ట్రం పరంగా తూనికలు కొలతల శాఖ అధికారులు కూడా జోక్యం అనివార్యం అవుతున్నా ఆశాఖ జాడలేదు. ఫలితంగా కేంద్రప్రభుత్వ ఆదేశాల ఫలితాలను అందరూ అందుకోలేకపోతున్నారు. షాపింగ్ మాల్‌లు, సూపర్ మార్కెట్‌లు ఇతర మరికొన్ని షాపులు వినియోగదారులకు బిల్లులను అందజేస్తున్నారు. మార్కెట్లలో నిత్యావసరాలు, ఇతర వస్తువులను ఇంతకుముందున్న ధరలకే విక్రయిస్తున్నారు. పన్ను తగ్గించిన వస్తు వుల జాబితాలో పాలు, పాల ఉత్పత్తులు, బ్రెడ్, బట్టలు, సబ్బులు, టూత్ పేస్టులు, పప్పు దినుసుల వంటివి ఉన్నాయి. వీటిలో కొన్ని జీరో స్లాబ్లో ఉండగా, మరికొన్ని 5 స్లాబ్లో ఉన్నాయి. దీంతో, సోమవారం నుంచి వీటి ధ రలు తగ్గుతాయని ప్రజలు ఆశించారు. చాలామంది వినియోగదారులు జీఎస్టీ తగ్గిన తరువాత నిత్యవసర వస్తువులు, ఇతర వస్తువులు కొనుగోలు చేయాని ప్రకటన వచ్చినప్పటి నుంచి ఈనెల 22వ తేదీ వరకు వేచిఉన్నారు. కొన్ని అత్యవసర వస్తువులు కూడా కొనుగోలు చేయకుండా ఆగారు. కాని ఇప్పుడు కూడా వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. జీఎస్టీ ధరలు ఈనెల 22వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని మార్కెట్‌లు బోర్డులు పెట్టినప్పటికి ఆచరణలో మాత్రం అమలు కావడం లేదు. కొన్ని దుకాణాదారులు ప్రభుత్వ ఆదేశాలను నీరుగార్చుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నెల 9న కొన్ని మార్గదర్శకాలను విడుదల చేసింది. వాటిని ఖచ్చితంగా అమలు పర్చాలని సూచించింది.

**కొత్తస్టాకు వచ్చేవరకు ఇవే ధరలు...**

తగ్గిన జీఎస్టీ ధరలతో తమకు ఎంతోకొంత ఆదా అవుతుందని భావించిన వినియోగదారులకు నిరాశే మిగులుతోంది. చిన్నచిన్న వీధుల్లో ఉండే కిరాణా షాపులలో కూడా జీఎస్టీ తగ్గిన ధరలు అమలు కావడం లేదు. ధరలు తగ్గాలికదాని ఎవరైనా ప్రశ్నిస్తే జీఎస్టీ ధరలు తగ్గకముందే తాము సరుకులు తెచ్చామని, అప్పుడు తాముకూడా అప్పటి జీఎస్టీ ధరలతోనే తీసుకువచ్చామని చెబుతున్నారు. మేము అధిక ధరలకు కొనుగోలు చేసి, ఇప్పుడు తక్కువ ధరకు విక్రయిస్తే మాకు నష్టం వాటిల్లుతుందని అంటున్నారు. కొత్త స్టాక్ వచ్చే వరకూ పాత రేట్లకే సరుకులను అమ్ముతాం" అని చెబుతున్నారు. వాహనాలు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ వంటి వాటిపై మాత్రం వినియోగదారులకు తొలిరోజు నుంచే జీఎస్టీ ప్రయోజనాలు అందుతుండగా, నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఇంకా తగ్గిన ధరలకు విక్రయించడం లేదు. ఎలక్ట్రానిక్ వస్తువులైన మిగతా 2లో

# ఐదు రోజులకోసారే!



## ఏసీపీ, టీపీఎస్ కోసం అర్జీదారుల పడిగాపులు
## అనుమతుల మంజూరులోనూ అవినీతి దందా
## అడిగినంత ఇచ్చేస్తే నిబంధనలతో పనిలేదు
## గృహ నిర్మాణాల ముసుగులో భారీగా కమర్షియల్ కాంప్లెక్స్‌లు
## జిహెచ్‌ఎంసి కమిషనర్ దృష్టి సారించాలని స్థానికుల డిమాండ్

**కూకట్‌పల్లి జోన్ ప్రతినిధి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** కూకట్‌పల్లి సర్కిల్ 24 అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ), టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ (టీపీఎస్)ల కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. ఇంచార్జి టీపీఎస్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి సర్కిల్ కార్యాలయానికి ఐదారు రోజులకు ఒకసారి వస్తుండడంతో అటు దరఖాస్తుదారులు, ఫిర్యాదుదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మాణాల అనుమతుల జారీతో పాటు అక్రమ నిర్మాణాలు సక్రమంగా కొనసాగేందుకు ఇద్దరు అధికారులు పెద్ద ఎత్తున మామూళ్ల తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భవన నిర్మాణల కోసం తీసుకున్న అనుమతుల ప్రకారం భవన నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలి. అయితే పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటున్న కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న అనుమతులకంటే అధనంగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికి పట్టించుకోవడంలేదు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భవన నిర్మాణ అనుతుల ద్వారా బల్దియాకు రావాల్సిన నిధుల్ని కొందరు టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది జేబులు నింపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద భవనాల్ని నిర్మిస్తున్నా కొందరు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకుని, అక్రమ నిర్మాణాలు సక్రమంగా సాగేందుకు తమ వంతు సహకారం అందిస్తున్నారు. నిర్మాణ అనుమతులు జారీచేసే టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల అవినీతి, అక్రమాల కారణంగానే అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమర్షియల్ బహుళంతస్తుల నిర్మాణాలతోపాటు జీప్లస్ టూ వరకు అనుమతులు తీసుకుని ఐదారు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణదారులతో పాటు బిల్డర్లతో కుమ్మక్కైన టౌన్‌ప్లానింగ్ అధికారులు కోట్లు దండుకుంటూ జేబులు నింపుకోవడానికే పరిమితం అయ్యారు. సామాన్య మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు అనుమతుల కోసం వెళితే లేనిపోని నిబంధనలు చెప్పి ఇబ్బందులు పెట్టే అధికారులు బిల్డర్లు చేపడుతున్న అక్రమ వాణిజ్య భవనాల విషయంలో ఎందుకు చూసి, చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం నివాసాల్లో వాణిజ్య భవనాలను అనుమతి ఇవ్వకూడదు. ఇక్కడ పరిస్థితి అందుకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు 50 శాతానికి పైగా నిబంధనలకు విరుద్ధంగానే జరుగుతున్నాయి. గృహ నిర్మాణాలకు అనుమతి పొంది కమర్షియల్ కాంప్లెక్స్‌లుగా మార్చుతున్నారు. అయితే కమర్షియల్ కాంప్లెక్సులు, షాపింగ్ కాంప్లెక్సుల నిర్వాహకులు నిర్మాణ సమయంలో పార్కింగ్ స్థలానికి సెల్లార్లు చూపుతున్నారు. ఆ తర్వాత నిబంధనలేవీ పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా సెల్లార్లలో కూడా వాణిజ్య అవసరాలకు మడిగెల్ని ఏర్పాటు చేస్తున్నారు. రహదారుల వెంట బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్నప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సెల్లార్లు కేటాయించాలని నిబంధనలున్నా అమలవుతున్న దాఖలాలు కనిపించడంలేదు. అనేక ప్రాంతాల్లో భవ నాలకు సెల్లార్లు ఉన్నా చాలా వరకు పార్కింగ్ స్థలం వదలడం లేదు. ఈ నేపథ్యంలో బహుళంతస్తుల భవన నిర్మాణదారులు మిగతా 2లో

**సిబ్బంది కొరత వలన సకాలంలో చర్యలు తీసుకోలేకపోతున్నాం : డిసి**

కూకట్‌పల్లి సర్కిల్ 24 పరిధిలో అడ్డూ అదుపు లేకుండా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని డిప్యూటి కమిషనర్ బి.గంగాధర్‌ని వివరణ కోరగా ఇప్పటికే పలు అక్రమ నిర్మాణదారులకు నోటీసులు ఇవ్వడంతో పాటు కొన్ని భవనాలను కూల్చివేసినట్లు తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో సిబ్బంది లేమి కారణంగా భవన నిర్మాణాల అనుమతులతో పాటు అక్రమ నిర్మాణాలపై సకాలంలో చర్యలు తీసుకోలేకపోతున్నామని ఆయన తెలిపారు. అక్రమ నిర్మాణాల సమాచారాన్ని తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుం టామని డిప్యూటి కమిషనర్ తెలిపారు.

## కలలు పండాలి ఉయ్యాలో...



చార్మినార్ వద్ద బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న బిజెపి తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కుష్బూ సుందర్, రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మేకల శిల్పారెడ్డి, తదితరులు



సచివాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

# బతుకమ్మను బిఆర్ఎస్ రాజకీయలబ్ధికి వాడుకొంది

**-టిపిసిసిసి చీఫ్‌మహేష్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్**
**-గాంధీభవన్‌లో టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ బతుకమ్మ సంబరాలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగను బిఆర్ఎస్ రాజకీయలబ్ధి కోసం వాడుకొందని, తెలంగాణ సంస్కృతి మానవవనరుల సంరక్షణ ధ్యేయంగా కాంగ్రెస్ పనిచేస్తోందని అందులో భాగంగానే గల్ఫ్‌బాధితులకోసం ప్రత్యేకబోర్డు ఏర్పాటు చేశామని టిపిసిసి ప్రసిడెంట్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో మంగళవారం టిపిసిసి ఎన్నారై సెల్ ఆధ్వర్యంలోగల్ఫ్ సంక్షేమ బతుకమ్మ వేడుకలు ముఖ్య అతిథిగా హాజరైన టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ ౹్త, వెన్నెల గద్దర్, కాల్వ సుజాత, భవాని రెడ్డి, ఎన్నారై సెల్ వినోద్, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ చెన్నమనేని శ్రీనివాస రావు తదితర మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో



ఎన్నారై సెల్ ఆధ్వర్యంలోగల్ఫ్ సంక్షేమ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న పొన్నం ప్రభాకర్, మహేష్‌కుమార్‌గౌడ్

## మరోసారి ఆగిపోయిన మెట్రో రైలు : 8 నిమిషాల పాటు సాంకేతిక సమస్య

**హైదరాబాద్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణలో మరోసారి సాంకేతి లోపం తలెత్తింది. దీంతో పలు రైళ్ల ఆలస్యంగా నడిచాయి. ఈ పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్-మియాపూర్ మెట్రో మార్గంలో భరత్‌నగర్ స్టేషన్‌లో మెట్రో రైలు సుమారు 8 నిమిషాల పాటు సాంకేతిక సమస్యతో నిలిచిపోయింది. విద్యుత్ ఫీడర్ ఛానల్‌లో తలెత్తిన సమస్యతో రైలు నిలిచినట్లుగా ప్రాథమికంగా తెలుస్తోంది. భరత్‌నగర్ మెట్రో రైలు సిబ్బంది సమాచారం మేరకు టెక్నికల్ టీమ్ స్పాట్ చేసుకుని టెక్నికటల్ సమస్యను నిమిషాల్లోనే సరిచేశారు. సాంకేతిక సమస్యల వల్లనే రైలు ఆగిపోయిందని మెట్రో రైలు అధికారులు పేర్కొన్నారు.

# నాలాలను విస్తరించండి

## హైడ్రా ప్రజావాణిలో కమిషనర్ రంగనాథ్ ఆదేశం



ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భారీ వర్షాలు కురుస్తున్న వేళ హైడ్రా ప్రజావాణికి నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయి. నాలాలు ఆక్రమణలకు గురై వరద నీరు సాఫీగా సాగక తమ నివాస ప్రాంతాలు నీట మునుగుతున్నాయని పలువురు మంగళవారం హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. చెరువులను అనుసంధానం చేస్తూ సాగే నాలాలు కబ్జాలకు గురి అవ్వడంతో పై నుంచి వచ్చిన వరద నేరుగా చెరువుకు వెళ్లకుండా.. కాలనీలను ముంచెత్తుతోందని పలువురు ఫిర్యాదు చేశారు. ఇలా మంగళవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 49 ఫిర్యాదులు వస్తే.. ఇందులో 30కి పైగా నాలా ఆక్రమణలు, వరద ముంపునకు సంబంధించినవి ఉన్నాయి. చెరువుల తూములు మూసేయడంతో పైన ఉన్న కాలనీలు నీట మునుగుతున్నాయని పలువురు ఫిర్యాదులు చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ విలేజ్‌లో బందంకొమ్ము చెరువు నాలాను డైవర్ట్ చేయడం వల్ల వరద సాఫీగా సాగక దాదాపు 8 కాలనీలు వరదతో ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు పెద్దమొత్తంలో వచ్చి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు. కొన్ని చోట్లకు తాను వచ్చి పరిశీలిస్తామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. .. యూసుఫ్‌గూడ వద్ద ఉన్న కృష్ణ నగర్‌లో మురుగు, వరద నీరు ముంచెత్తుతోందని.. ఏమాత్రం వర్షం పడినా ఇంట్లోంచి బయటకు రాలేకపోతున్నామని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాల్లో పేరుకుపోయిన పూడికను తొలగించిన చోట ప్రవాహం బాగున్నా.. మొత్తం క్లీన్ చేయకపోవడంతో సమస్యతలెత్తుతోందని.. నాలాను విస్తరించాలని అక్కడి నివాసితుల హైడ్రాకు విజ్ఞప్తి చేశారు.. శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ వద్ద ఉన్న మయూరీనగర్‌లో వరద నీరు పోయే నాలాను అబ్బులు అనే వ్యక్తి ఆక్రమించి నిర్మించడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని నివాసితులు ఫిర్యాదు చేశారు. నాలాను ఆక్రమించి కంపౌండ్ వాల్ నిర్మించడంతో నీరు సరిగా వెళ్లకపోవడం, కాలనీలో నీరు నిలిచిపోవడంతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. కూకట్పల్లి మాధవినగర్లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని బయటి వ్యక్తులు వచ్చి కాజేయాలని చూస్తున్నారని.. వేరే దగ్గరి డాక్యుమెంట్‌తో ఇక్కడి స్థలాన్ని కొట్టేయాలనుకుంటున్నారని మాధవినగర్ వెల్ఫేర్ సొసైటీ వాళ్లు హైడ్రాకు పిర్యాదు చేశారు. 6 ఎకరాల మేర ఉన్న ఈ లేఔట్‌లో 500ల కుంటుంబాలు నివసిస్తున్నాయని.. తమకు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కోరారు. మిగతా 2లో

# భూసేకరణ వేగవంతం

**- కెబిఆర్ పార్కు ప్రాజెక్టు పనులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలి**
**- జిహెచ్‌ఎంసి కమిషనర్ కర్ణన్ ఆదేశం**

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న హెచ్-సిటీ పనులకు సంబంధించి కేబీఆర్ చుట్టూ భూసేకరణను వేగవంతం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. పనుల గ్రౌండింగ్ సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్‌జయంతి, ఛీఫ్ ఇంజనీర్(ప్రాజెక్ట్స్) భాస్కర్‌రెడ్డి, జూబ్లీహిల్స్ డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్యతో కలిసి జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 2 నుండి మిగతా 2లో

# తమ్మీ.. టిక్కెట్ మనదే..!

- అధిష్టానం పనిచేసుకోమన్నది
- ఉప ఎన్నికల ఖర్చు కూడా సిద్ధం చేసుకున్నాం
- ఢిల్లీలో లైన్ క్లియర్ అయిందంటూ ప్రచారం
- జూబ్లీహిల్స్‌లో ఆశావాహుల ముందస్తు హడావుడి
- రోజుకొక కొత్త పోస్టర్‌తో తెరపైకి కొత్త ముఖాలు
- రసవత్తరంగా మారుతున్న కాంగ్రెస్ ముఖచిత్రం



**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** తమ్మీ.. టిక్కెట్ మనకు కన్ఫార్మ్ అయ్యింది.. అధిష్టానంతోనూ మాట్లాడాను.. సైలెంట్‌గా పనిచేసుకోమన్నారు.. మనోళ్లు ఎవరున్నారో చూడు.. అందరిని కలుసుకొని..కలుపుకొని ముందుకు సాగాలి.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపెన్నికల నేపథ్యంలో ఆశావాహులంతా తమ అనుచరగణాలతో చెబుతున్న మాటలివి.. రోజుకొక కొత్త పేరు.. కూడళ్లలో కొత్త ముఖాలతో ఫ్లెక్సీలు.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపెన్నికల నేపథ్యంలో నెలకొన్ని చిత్రవిచిత్రాలు.. టిక్కెట్ మనకు 'కన్ఫార్మ్' అయ్యిందంటూ ఎవరికి వారే రంగంలోకి దిగుతున్నారు.. కార్యకర్తలను కూడగట్టుకొని ఎన్నికల కోసం అప్పుడే కాలుదూస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపెన్నికల నేపథ్యంలో అధికార పార్టీ ఆశావాహుల జాబితా చాంతాడంత మారింది. ఎవరికి వారే.. యమునా తీరే అన్న చందంగా టిక్కెట్ తమకే దక్కిందని, పెద్దల ఆశీస్సులు లభించాయని ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి ఇక్కడ అభ్యర్థులుగా రోజుకొక కొత్త పేరు వినిపిస్తుంది. అంతేకాదు.. రోజుకొక కొత్త ఫ్లెక్సీ పుట్టుకొస్తుంది. కొద్ది రోజుల వరకు గతంలో ఎమ్మెల్యేగా పోటీపడిన నవీన్‌యాదవ్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ పేర్లు మొదటి నుంచి వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నన్ను కూడా పనిచేసుకోమన్నారని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ఆశావాహుడిగా రంగంలోకి దిగారు. ఇక గతంలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరిన మురళీగౌడ్ సైతం రంగంలో నేను ఉన్నానంటూ నియోజకవర్గంలో ఫ్లెక్సీలను ఏర్పాటుచేశారు. వీరే కాకుండా తాజాగా కంజర్ల విజయలక్ష్మికి సంబంధించిన ఫ్లెక్సీలు సైతం ఇప్పుడు మొత్తం దర్శనమిస్తున్నాయి. తమకు పార్టీ అధినాయకత్వం ఆశీస్సులు మెండుగా ఉన్నాయని, టిక్కెట్ తనకే దక్కుతుందని ఆమె ఇప్పటికే తన కార్యకర్తల వద్ద స్పష్టం చేస్తున్నారు.

**అస్త్రశస్త్రాలు సిద్ధం..**

ఇదిలా ఉంటే కొందరు నాయకులు మరో అడుగు ముందుకేశారు. పార్టీ టిక్కెట్ తనకే అని చెప్పిందని, ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి అయ్యే ఖర్చుకు సంబంధించిన మిగతా 2లో

# ఇఎన్‌టిని పట్టించుకునే నాథుడేడి?



కోఠి ఇఎన్‌టి ఆసుపత్రిలో మురుగునీరు దృశ్యం

## ఆస్పత్రి ప్రాంగణంలో తీవ్ర దుర్గంధం
## నాలా పగిలి మురుగు నీటి ప్రవాహం
## ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
## రోగులు, సిబ్బందికి తీవ్ర అవస్థలు
## ఆసుపత్రి బయట నాలా కబ్జా చేసి షాపు నిర్మాణం
## కన్నెత్తి చూడని ప్రజాప్రతినిధులు

**గోషామహల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** కోఠిలోని ఇఎన్‌టి ఆసుపత్రికి వస్తున్నారా?.. ముక్కు మూసుకుని రండి..మాస్కు పెట్టుకోండి.. ఇదీ ఆస్పత్రి అధికారుల హెచ్చరిక. ఉన్న రోగాలు నయం చేయించుకోవటానికి అక్కడి వెళితే కొత్త రోగాలు అంటుకునే దయనీయ స్థితి అక్కడ కనిపిస్తోంది. ఆస్పత్రి ప్రాంగణంలో కాలు కిందపెట్టే పరిస్థితి లేదు. డ్రెయినేజీలోకి వెళ్లాల్సిన మురుగు నీరు అంతా ప్రాంగణంలోకి ప్రవహిస్తోంది. గత వారం రోజులుగా వైద్యం కోసం వచ్చే రోగులు, వైద్యులు, సిబ్బంది అనేక అవస్థలకు గురవుతున్నారు. నాలా పగిలి పోవడంతో మురుగునీరు లీక్ అవుతోంది. ఈ విషయాన్ని పలుసార్లు జలమండలి, జిహెచ్‌ఎంసి అధికారులకు ఆస్పత్రి అధికారులు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. జలమండలి, జిహెచ్‌ఎంసి అధికారుల మధ్య సమన్వయ లోపం వలన ఈ సమస్యను పరిష్కరించే నాథుడు కనిపించటంలేదు. మరోవైపు స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే కూడా పట్టించుకోవడంలేదని మిగతా 2లో

## యూపీహెచ్‌సీలో స్వస్థ్‌నారీ సశక్త్ పరివార్ అభియాన్


ఉచిత మెగా హెల్త్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్లు

**ముషీరాబాద్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ముషీరాబాద్ యూపీహెచ్‌సీ లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ పద్మజ, ముషీరాబాద్ యూపీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి, గాంధీహాస్పటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ సౌమ్యారెడ్డి, నిలోఫర్ హాస్పటల్‌కు చెందిన పెడియాట్రీషియన్ డాక్టర్ పూజిత, ఈఎన్‌టి హాస్పటల్ నుంచి డాక్టర్ షేక్ దిల్‌రుబా, ఉస్మానియా జనరల్ హాస్పటల్ నుంచి డాక్టర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ అర్షియా, సైక్రియాటిస్ట్ డాక్టర్ మల్లిఖార్జున్, గాంధీ హాస్పటల్ నుంచి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తులసీ లక్ష్మీదేవి, సరోజిని దేవి కంటి హాస్పటల్ నుంచి ఆప్తమాలజిస్ట్ డాక్టర్ హప్స, ఉస్మానియా హస్పటల్‌కు చెందిన డెంటిస్ట్ డాక్టర్ రాచాకుందన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, తగిన మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ మనోజ్‌రెడ్డి తెలిపారు.

## 24న పీపుల్స్‌ప్లాజాలో బతుకమ్మ ఉత్సవాలు : తలసాని


కంటోన్మెంట్ బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశమైన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** ప్రకృతిని,పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నేతలతో మారేడ్‌పల్లిఓని తన కార్యలయంలో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగని, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరపుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో బతుకమ్మ విశిష్టతను పెంచే విధంగా ఘనంగా నిర్వహించామన్నారు. అదే విధంగా ఈ నెల 24న పీపుల్స్ ప్లాజాలో బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల్లో కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి మహిళలు తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేవరేజెస్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేశ్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, మాజీ బోర్డు మెంబర్లు పాండు యాదవ్,లోకనాథం, శ్యామ్, నళిని కిరణ్,అనితా ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు షర్వీన్, కిరణ్, పెంట శ్రీహరి,సంతోష్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే సహించేది లేదు
### : సిఈఓ మధుకర్ నాయక్


పికెట్ ఎరుకల బస్తీలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న కంటోన్మెంట్ బోర్డు ఇంజనీర్లు

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** రక్షణ శాఖ, కంటోన్మెంట్ బోర్డు స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపిడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ హెచ్చరించారు. 4వ వార్డు పికెట్ డిపో ఎరుకల బస్తీలో 220 చదరపు గజాల రక్షణ శాఖ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా శశికపూర్ అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా 3 అంతస్థుల భవనాన్ని నిర్మించుకున్నాడు. మంగళవారం సిఈఓ ఆదేశాల మేరకు బోర్డు ఇంజనీర్లు జేసిబి సహాయంతో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు సి.హెచ్.ఉమా శంకర్, దినేశ్, హెల్త్ సూపరిండెంట్ ఎం.దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందు స్మశానవాటిక సుందరీకరణ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటికలో సుమారు యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను అలాగే సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటి రూమ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి గ్రేవీయర్డ్‌లో పాద యాత్ర చేసి అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజగది నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాచ్‌మెన్ రూమ్‌లను పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రవి కుమార్ పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు నూతన జాయింట్ సిఈఓగా ఆషిక్ హుస్సేన్


కంటోన్మెంట్ బోర్డు నూతన జాయింట్ సిఈఓను సన్మానిస్తున్న బోర్డు మెంబర్ బానుక నర్మధ

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నూతన జాయింట్ సిఈఓగా అసిక్ హుస్సెన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలో ఐడీఈఎస్ అధికారిగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆయన తొలి పోస్టింగ్‌పై వచ్చి జాయింట్ సిఈఓగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు పనిచేసిన జాయింట్ సిఈఓ పల్లవి విజయ్ వన్సీ అహ్మద్ నగర్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిసి ఇరువురికి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బి.ఎన్.శ్రీనివాస్,బానుక మల్లికార్జున్‌లతో పాటు బిజెపి నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి


స్మశాన వాటిక పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

**మెహిదీపట్నం, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** ఇబ్రహీంబాగ్‌కు చెందిన స్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని కోరుతూ గ్రామ స్మశాన వాటిక పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు సీనియర్ నాయకులను కలిసి వినతి పత్రం అందజేశారు. కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ మండల పరిధిలోని ఇబ్రహీంబాగ్ లోని 17 ఎకరాల గైరాన్ భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో ఇబ్రహీం బాగ్ గ్రామ ప్రజలకు దహన సంస్కారాలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది.17 ఎకరాల గైరాన్ భూమి స్థలం ప్రభుత్వం స్మశాన వాటికకు కేటాయించడంతో దశాబ్దాలుగా దహన సంస్కారాలు చేసుకొని సమాధులను నిర్మించుకోవడం జరిగిందని గ్రామస్తులు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో పాటు మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. స్మశాన వాటిక స్థలాన్ని ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇవ్వడాన్ని వెంటనే రద్దు చేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పరిష్కరించేందుకు కృషి చేస్తామని గ్రామ స్మశాన వాటిక పరిరక్షణ సభ్యులకు హామీ ఇచ్చినట్లు ఆ కమిటీ అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు రాజు వస్తాద్ తెలిపారు. మాజీ ఎంపీ విహెచ్.హనుమంతరావు తో పాటు రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ లకు కూడా సమస్యను వివరించామని చెప్పారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక స్థలం విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా సంబంధిత అధికారులతో కూడా మాట్లాడి ఇబ్రహీంబాగ్ ప్రజలకు న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామ ప్రముఖులు రాజు వస్తాద్, దయానంద్, వివిస్ రాజు, సురేష్ పటేల్, రాకేష్ పటేల్, పరమానందం, విశాల్ పటేల్, ప్రశాంత్ పటేల్, సాయి, పరుశురాం, శ్రీనాథ్ లు ఉన్నారు.

## చింతల్ స్మశానవాటిక అభివృద్ధికి కృషి చేయాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్


చింతల్ భగత్‌సింగ్‌నగర్ స్మశానవాటికను పరిశీలిస్తున్న కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానద్, కార్పొరేటర్ రషీదా మహ్మద్‌రఫి, అధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, గాజులరామారం ఎక్జిక్యూటీవ్ ఇంజనీరు కిష్టప్ప.

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**
చింతల్ స్మశానవాటికలో మౌలిక సదుపాయాల కల్పనకు కాలనీ సంక్షేమసంఘాల నాయకత్వంలో కలిసి ముందుకు రావాలని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ విజ్ఞప్తిచేశారు. చింతల్ శ్మశానవాటక కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి పరిశీలనకు వచ్చిన సందర్భంగా ఆయన చింతల్ స్మశానవాటికలో ప్రస్తుతం వున్నపరిస్థితులను గాజులరామారం ఎక్జిక్యూటీవ్ ఇంజనీరు కిష్టప్పను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా చింతల్ భగత్‌సింగ్‌నగర్ స్మశానవాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేగల కృష్ణమూర్తి, రాజా సదానంద్, గౌరిగె శ్రీశైలంయాదవ్‌లతోపాటు కమిటీ నిర్వాహకులు స్థానిక స్మశానవాటికలో మౌలిక సదుపాయాల లేమిపై శాసనసభ్యులు వివేకానంద్‌కు వివరించారు. ఈసందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ గత 12ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో వైకుంఠధామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. చింతల్ స్మశానవాటికలో పెరిగిపోయిన చెట్లను తొలగించడంతో పాటు నీటివసతి ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, స్నానపు గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, వాచ్‌మెన్ రూమ్, వాహనాల పార్కింగ్ తదితర అన్ని వసతల కల్పనకు వెంటనే పనులు ప్రారంభించాలని గాజులరామారం ఎక్జిక్యూటీవ్ ఇంజనీరు కిష్టప్పను ఆదేశించారు. కార్యక్రమంలో చింతల్ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ రషీదా మహ్మద్‌ఫి, స్మశానవాటిక అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దేగల క్రిష్ణమూర్తి, బిజెపి నాయకులు కొట్టే రాజా సదానంద్, శ్రీశైలంయాదవ్, ప్రేమ్‌కుమార్, సాంభయ్య, కర్నేకంటి మల్లేశ్, చింతల అశోక్, అల్లాబకాష్, గాజులరామారం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు కిష్టప్ప, డిప్యుటీ ఇంజనీరు విశాలాక్షి, అసిస్టెంట్ ఇంజనీరు అశోక్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు. చింతల్, చంద్రానగర్ కాలనీ, భగత్‌సింగ్‌నగర్, దుర్గయ్యనగర్, ఆదర్శనగర్, వై.ఎం.ఎస్.కాలనీ, సాయికాలనీ, శివనగర్, సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కుమారి పాశుపతి చండీ హోమం


హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**నిజాంపేట్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
విజయదశమి మహోత్సవంలో భాగంగా రెండవ రోజు కుమారి దేవి అమ్మవారు అనుగ్రహిస్తుందని, కుమారి దేవి అమ్మవారు వివాహం కాని వారికి అమ్మవారి అనుగ్రహంతో వారికి పెళ్లి అవుతుందని, కుజ దోష నివారణ జరుగుతుందని ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి వారి ధర్మపత్ని పద్మమ్మలు నిజాంపేట్‌లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు కుమారి దేవి చండీ హోమంలో పాల్గొన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఎవరైతే మగ, ఆడ వివాహం కాని వారికి వివాహం జరిగి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, కుజదోష నివారణ జరగాలని ఈ ఆరాధనలో పాల్గొని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు. ప్రజలందరూ కూడా వేలాదిగా పాల్గొన్నారు. ఓ పక్కన ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి, బొర్రా అశోక్, నిజాంపేట్ గ్రామ పెద్దలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారిని ఆరాధించుకున్నారు.

### నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ధన దాహం!

**నిజాంపేట్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
నిజంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్‌లో చిరు వ్యాపారులు (పూలు, పళ్ళు,కూరగాయలు) దగ్గర మున్సిపల్ టాక్స్ పేరిట రోజుకు 30 రూపాయలు వసూలు చేస్తూ యధేచ్చగా రహదారి ఆక్రమణలను ప్రోత్సహిస్తూ తద్వారా ఎంతో రద్దీగా ఉండే ప్రగతి నగర్ రహదారులను మరింత ఇరుకుగా తయారయ్యేలా ట్రాఫిక్ సమస్యలు తలెత్తేలా చేస్తున్నారని తెలంగాణ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులను ఫుట్ పాత్‌ల మీద వ్యాపారం చేసుకోవాలని చెప్పిన కూడా మేము మున్సిపాలిటీకి డైలీ టాక్స్ కడుతున్నాము మేము ఎందుకు ఫుట్ పాత్‌ల పైన చెయ్యాలి మేము రోడ్ మీదనే చేస్తాం అని యధేచ్చగా చెప్పడం జరిగిందన్నారు. దీని వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని, ఇదంతా మున్సిపల్ కమిషనర్‌కి తెలిసి జరుగుతుందా తెలియక జరుగుతుందో సదరు అధికారులే వివరణ ఇవ్వాలన్నారు. తద్వారా ప్రగతినగర్ ప్రజల ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని, ఈ సమస్యకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### అభివృద్ధి పనుల వేగవంతం చేయాలి : కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 23 ప్రభాతవార్త**
డ్రైనేజీ, రోడ్లపై నిలిచేనీటిని ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు దీర్ఘకాలంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు చేపట్టి పూర్తిచేయడం ద్వారా ప్రజలకు తోడ్పడాలని రంగారెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్‌శేఖర్‌గౌడ్ విజ్ఞప్తిచేశారు. మంగళవారం డివిజన్‌పరిధిలోని గిరినగర్, గాంధీనగర్, వెంకట్‌రామిరెడ్డినగర్ తదితర ప్రాంతాలలో కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉపకమిషనర్ వడ్డేపల్లి నర్సింహ్మా, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు లక్ష్మిగణేష్, గాంధీనగర్ ఐలా చైర్మెన్ స్వామిగౌడ్, మేనేజర్ నజీరొద్దీన్ బాషా, బి.కార్తీక్‌గౌడ్‌లతో కలిసి పర్యటించారు. ఈసదర్భంగా ఆయా కాలనీలలో దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోని పనులను స్థానికులు కార్పొరేటర్, అధికారులకు మొరపెట్టుకున్నారు.

### అన్నదానం చేసిన జంపన ప్రతాప్

**కంటోన్మెంట్,సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:** దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో రోజు అమ్మవారిని పూజిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. మంగళవారం బోయిన్‌పల్లి బాపూజీ నగర్‌లోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుట్టి నర్సింహ, ప్రేమ్ ముదిరాజ్,శ్రీకాంత్, రామారావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలను ఎందుకు అమలు చేయడం లేదు : రామచంద్రరావు


ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిజెపి నాయకున్ని పరామర్శిస్తున్నతెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు .రామచంద్రరావు,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్

**అఫ్జల్‌గంజ్,సెప్టెంబర్ 23ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినహామిలను అమలు చేయడంలేదని తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావు ఆరోపించారు.ఈమేరకు కాంగ్రెస్ తప్పుడు హామిలకు వ్యతిరేకంగా గత 8రోజులుగా నిరాహార దీక్ష చేపట్టిన అశోక్‌కుమార్‌గౌడ్ ఆరోగ్యం క్షీణించి పోవడంతో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్రరావుతో పాటు బిజెపి జాంబాగ్‌డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్, ఉపాధ్యక్షులు గౌతమ్,మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం, బిజెపి యువ నాయకులు గణేష్‌కుండే,లడ్డుయాదవ్‌లు ఉస్మానియా ఆసుపత్రికి వెళ్లి అశోక్‌గౌడ్ ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులురామచంద్రరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించలేకపోయిందన్నారు.దీనికి తోడు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలేదని దుయ్యబట్టారు.కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ఎందుకు అమలు చేయడలేదని ప్రశ్నించారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ ఉత్సవాలు సనాతన ధర్మానికి ప్రతీకలు


బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల ఆవరణలో బతుకమ్మ సంబురాలు నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, సెప్టెంబరు 23 ప్రభాతవార్త:**
బతుకమ్మ ఉత్సవాలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ బిఆర్.విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ గడ్డం సరోజా వివేక్ అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.విద్యాసంస్థల ఆవరణలో బతుకమ్మ ఉత్సవాలఉ అంబరాన్నంటాయి. విద్యార్థినులు నూతనవస్త్రాలు ధరించి వివిధ రకాల పుష్పాలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్ర మంలో విద్యాసంస్థలకు చెందిన అన్ని కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, విద్యార్థుల ఆటపాటలతో ఎంతో ఘనంగా ముగిసింది.

### యువతిపై బ్లేడుతో యువకుడు దాడి

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**
మాట్లాడదామని చెప్పి రప్పించిన యువతిపై ఓ యువకుడు బ్లేడుతో దాడి చేసిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూకట్‌పల్లిలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన ఎండి మోషిన్, ఆఫ్రిన్ (20) గతంలో ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తదనంతరము ఇద్దరూ ప్రేమించుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరూ చిన్న చిన్న విషయానికి గొడవ పడుతుండడంతో మనస్పర్ధలు ఏర్పడ్డాయి. దీంతో యువతి మోషిన్ ప్రవర్తన నచ్చకపోవడంతో గత కొంతకాలంగా అతని నుండి దూరంగా ఉంటుంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి యువతి ఇంటికి వెళుతుండగా నీతో మాట్లాడాలని మూసాపేటలోని మెట్రో స్టేషన్‌కి రావలసిందిగా మోషిన్ చెప్పడంతో ఆమె అక్కడికి చేరుకుంది. రాత్రి 11 గంటల ప్రాంతంలో మూసాపేట సమీపంలోని మెట్రో స్టేషన్ వద్ద ఇద్దరి మధ్య వాగ్వివాదం పెరగడంతో కోపోద్రుక్తుడైన మోషిన్ తన వెంట తెచ్చుకున్న బ్లేడుతో యువతి కడుపుపై తీవ్రంగా పొడిచాడు. దీంతో రక్తస్రావం కావడంతో మోషిన్ అక్కడి నుండి పారిపోయాడు. ఈ మేరకు బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి


గాయత్రీదేవి అలంకారంలో పెద్దమ్మతల్లి


కనకదుర్గాదేవి ఆలయంలో పూజాల్లో పాల్గొన్న హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవి.

**జూబ్లీహిల్స్, సెప్టెంబరు 23, ప్రభాతవార్తః**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. పంచ ముఖాలతో ఆరెంజ్ రంగు దుస్తుల్లో కొలువైన అమ్మవారిని దర్శించుకొనేందుకు భక్తులు బారులు తీరారు. ఉదయం 3 గంటలకు పెద్దమ్మతల్లికి అభిషేకం, అనంతరం హారతి, మంత్రపుష్పం,10 గంటలకు పారాయణాలు,రాత్రి 8 గంటల కు పెద్దమ్మతల్లి ఉత్సవమూర్తి ఊరేగింపు, పవళింపు సేవ నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లి గజలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శన మివ్వనుంది.
- బంజారాహిల్స్‌లోని కనకదుర్గా దేవి ఆలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా అమ్మవారిని హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవి దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- శ్రీనగర్‌కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాల్లో భాగంగా భ్రమరాంబిక దేవి మంగళవారం భక్తులకు గాయత్రి దేవి రూపంలో దర్శనమిచ్చింది. ఉత్సవాల నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### నేటి నుంచి నవాహ్నిక బ్రహోత్సవాలు

శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరసామి దేవాలయంలో ఈ నెల 24(నేడు) నుండి అక్టోబరు 3 వరకు వెంకటేశ్వరస్వామి నవాహ్నిక బ్రహ్మోత్సావాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ సిపిరి అర్జున్ యాదవ్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా 24న సాయంత్రం 6 గంటలకు విష్ణుసహస్రనామ పారాయణం, రాత్రి 7 గంటలకు స్వామివారి శేష వాహన సేవతో బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. అనంతరం పుణ్యాహవాచనం, రక్షాబంధనం, అంకుర్పాణ, యాగశాల ప్రవేశం, అఖండదీపారాధన, కుంభస్థాపన తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## పాపిరెడ్డినగర్‌కాలనీలో రోడ్డుకబ్జాలను అరికట్టాలని హైడ్రాకు వినతి


కబ్జాలను అరికట్టాలంటూ హైడ్రా అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించిన కొండల్‌రెడ్డి,కాలనీ వాసులు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి డివిజన్‌లోని పాపిరెడ్డినగర్‌కాలనీ లింక్‌రోడ్డుకు అడ్డుగా రోడ్డును కబ్జాచేసి నిర్మించిన ప్రహారీగోడను వెంటనే తొలగించాలని పాపిరెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం అద్యక్షులు బద్దం కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కొండల్‌రెడ్డి మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్‌లోని పాపిరెడ్డినగర్, సురభికాలనీ, సందయ్యనగర్, రాజీవ్ గృహకల్ప, ఆరంభ్ టౌన్‌షిప్ తదితర కాలనీలలో సుమారు 45వేల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. ఈ ప్రాంతానికి ఒకే ఒక్క రోడ్డు ఉన్నదన్నారు. వర్షాలు పడినప్పుడు లింగంపల్లి రైల్వేస్టేషన్ ఓవర్‌బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచి తమ ప్రాంత వాసులకు వేరొక రహదారి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కాగా పాపిరెడ్డినగర్‌కాలనీ ప్లాట్‌నంబర్1827 ప్లాట్‌గల వ్యక్తి కాలనీలోని లేఅవుట్‌లో ఉన్న రోడ్డును కబ్జాచేసి ప్రహారీగోడ నిర్మాణం చేశారని, ప్రహారీగోడను తీసివేసి పాపిరెడ్డి నగర్‌కు, జీహెచ్ఎంసీ కార్యాలయం,జీఎస్ఎం మాల్‌కు వస్తున్న 150ఫీట్ల రోడ్డు,మదీనాగూడ సర్వేనంబర్ 48 లే అవుట్‌లో ఉన్న రోడ్డుకు అనుసంధానంగా తమ ప్రాంత వాసుల కోసం రోడ్డు సౌకర్యాలం కల్పించి తమకు న్యాయం చేయాలని ఆయన విన్నవించారు. ఈ విషయమై పలుమార్లు జీహెచ్ఎంసీఅధికారులకు, స్థానిక ప్రజాప్రతినిదులకు విన్నవించినప్పటికీ ఇప్పటి వరకు రోడ్డు సమస్యకు పరిష్కారం కనిపించలేదని వాపోయారు. ఈ విషయమై హైడ్రా చొరవ చూపి లింక్‌రోడ్డుకు అడ్డుగా రోడ్డును కబ్జాచేసిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

### కుటుంబంలో కలకలం ...ముగ్గురిపై కేసు నమోదు

**ఎల్.బి.నగర్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:**
మహబూబాబాద్ జిల్లారెడ్డాల గ్రామానికి చెందిన ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్‌లోని బ్లైండ్స్‌కాలనీలో ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం సృష్టించింది. సోంల తండాకు చెందిన బోడ రవి(40) బోడ స్వరూప (35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు. గత కొన్ని సంవత్సరాలుగా అదే గ్రామానికి చెందిన బానోత్ అనిల్‌కుమార్(24)తో స్వరూపకు పరిచయం ఏర్పడి తరచూ కలుసుకోవడం, ఆ కారణంగా భార్యాభర్తల మధ్య విభేదాలు వచ్చాయి. కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయని రవి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గ్రామపెద్దలు ఈ విషయం దృష్టికి తీసుకెళ్లినా, అనిల్ ప్రవర్తనలో మార్పురాలేదు. కాగా ఇటీవల అనిల్‌కుమార్ తండ్రి బానోత్ కిషన్ అతని తమ్ముడు బానోత్‌రెడ్డి, స్వరూపను ఆమె మెడలో ఉన్న బంగారు ఆభరణాలు, మంగళసూత్రం ఇవ్వమని ఒత్తిడి చేశారు. అందుకు ఆమె నిరాకరించింది. రెండు రోజుల క్రితం అనిల్ మాయమాటలు చెప్పి స్వరూపను హైదరాబాద్‌కు రప్పించాడని, సెప్టెంబర్ 20న ఆమె ఇంటి నుండి వెళ్లిపోయిందని రవి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు. సెప్టెంబర్ 21 ఉదయం రవి తన భార్యకు ఫోన్‌చేయగా, స్వరూప తాను అనిల్‌తో ఉన్నానని చెప్పారు. అదే రోజు రాత్రి 11.35 గంటలకు పోలీసులు ఆమె మరణించినట్లు వెల్లడించారు. తక్షణమే కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌కు చేరుకున్న రవి, నాగోల్‌లోని బ్లైండ్స్‌కాలనీలోని అనిల్ అద్దె ఇంట్లో స్వరూప బాత్రూంలో ఉరివేసి మృతిచెందినట్లు గుర్తించారు. తన భార్య మరణానికి బానోత్ అనిల్, బానోత్ కిషన్, బానోత్‌రెడ్డి బాధ్యులని రవి ఆరోపిస్తూ, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

### సమస్యలను పరిష్కరిస్తూ ఆస్తి పన్ను వసూలు చేయాలి
#### : చార్మినార్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

**చార్మినార్,సెప్టెంబరు 23 ప్రభాతవార్త :**
ఆస్తి పన్ను సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవటంతో పాటు మొండి బకాయిలను రాబట్టెందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జీహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాతబస్తీ చాంద్రాయణ గుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ఆస్తి పన్న సమస్యలు, మొండి బకాయిల వసూళ్లపై ఆస్తి పన్ను విభాగం అధికారులతో ఆయన సమీక్షా సమేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాతబస్తీ లోనిఆస్తి పన్ను చెల్లింపుదారుల సమస్యలను పరిష్కరిస్తూ పన్ను వసూళు చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంద్రాయణగుట్ట,సంతోష్‌నగర్, చార్మినార్,ఫలక్‌నుమా,రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఎల్.బి.నగర్ సర్కిల్-4
సంక్షిప్త టెండర్ ప్రకటన
నిట్ నెం.25/EEC-4/LBNR/GHMC/2025-26, తేది: 22.09.2025
పని యొక్క పేరు : నిర్వహణ పనులు -01 నం.లు, అంచనా మొత్తం : రూ.4.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 23.09.2025 మ.3.00గం., 26.09.2025 మ.3.00గం. అధికారి పేరు మరియు చిరునామా, సెల్ నం: శ్రీ వి.కార్తిక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, GHMC, (M)9701365519 తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎల్.బి.నగర్ సర్కిల్-4, GHMC.
DIPR.NO.8498-PP/CL/ADVT/1/2025-26 తేది: 23.09.2025

CLASSIFIEDS

CHANGE OF NAME
★ I, Achanta Surya Satyavani R/o. H.No. 1-3-183/40/101 SBI Colony, Gandhi Nagar, Hyderabad have Corrected my name as Achanta Surya Satyavani instead of Kuchimanchi Surya Satyavani for all records purpose.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
O.S.No.748 of 2025
Between:-
Nagilla Shankar and others. ...Plaintiffs.
And
The Tahsildar and another. ...Defendants.
To,
All concerned
Whereas the above named Plaintiffs have filed the above Suit against the Defendants, praying above Hon'ble Court to pass Judgment & Decree in their favor as under:
a) to declare the Plaintiffs as the Legal heirs of late Nagilla Bharathi.
You the above named Defendant no.2 take notice that, the above case is posted on 22-10-2025 at 10.30 AM for your appearance and written statement if any, and if you failed to appear before the above Hon'ble Court either in person or through advocate, otherwise the matter will be decided in your absence.
//BY THE ORDER OF THE COURT//
Counsel for the Plaintiff
KAMTALA SREENIVAS & K. SAI KRISHNA, Advocates
O/o. H.No.11-6-141 (6-35 old), Pochammabagh Colony, Saroornagar, Hyderabad – 35.
Cell: 9440129813

IN THE COURT OF THE HON'BLE XVIIIADDITIONAL SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT:HYDERABAD
OS. No. 917OF 2025
BETWEEN:
SMT. Bimala Devi Chirania&others ...Plaintiffs
AND
The Tahsildar Office Charminar and others ...Defendants
To,
All Concerned,
Please take notice that the above named Plaintiffs has filed Suit For Declaration To Declare The Plaintiffs As The Legal Heirs/Successors Of Late Bishnu Kumar Chirania who Expired On 11.02.2025 for the legal status of Suit Schedule property"All that Flat No.206 on second floor of the building "RAMESHWAR APARTMENT", admeasuring 894 Square feet Plinth area and 134 Square feet common area in all 1028 Square feet in the said building together with 31 Square yards or 25.91 Square metres proportionate undivided share of land out of the total extent of 1306 Square yards or 1092 Square metres of land excluding the area affected by road widening, constructed in premises No.21-1-929, corresponding to New Mega City No.589 and 590, situated at Ghansi Bazar, Hyderabad, more fully delineated in red colour in the plan annexed hereto and bounded as follows: NORTH: Corridor & Staircase, SOUTH: Open Space, EAST:Open Space, WEST: Open Space," If any person or persons have any claims or objections appear on 07.10.2025 at 10:30 AM before above court, either in person or through advocate, otherwise the court will decides the matter in your absence.
(By order of the Hon'ble Court)
M/s.THAKUR ANOOP SINGH, ADVOCATES & ASSOCIATES, #3-5-873/A, AG-16,Matrushri Apartments, Hyderguda, Hyderabad-500029.
#9030685181.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DIST: AT HAYATH NAGAR.
O.S.NO.758 OF 2025
BETWEEN:
1. Patnam Kameshwari Devi, W/o. Late, Patnam Bala Subrahmanyam.
2. Gandham Shiva Jyothi
3. Patnam Swarna Gowri
...Plaintiff No.1 to 3
AND
1. Thasildar, Hayathnagar Mandal.
2. All concerned.
...Defendants
NOTICE
Please take notice that the above Suit has been filed by the Plaintiffs hereinTO DECLARE THE PLAINTIFFS ARE LEGAL HEIRS OF DECEASED Patnam Bala Subrahmanyam, to succeed the property as class I legal heirs for the properties which stand in the name of Late. Patnam Bala Subrahmanyam. The said case stand posted on 09.10.2025 for appearance. Any person interested may appear before this Hon'ble court on the above said date at 10.30 A.M. either in person or through counsel, failing which the matter will be decided as per law.
SCHEDULE OF PROPERTY
land bearing Plot No.85 (Southern part) admeasuring 150 sq. yards or equivalent to 125.4 sq. meters out of 300 Sq.Yds. in Survey Nos.228 and 229 in Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, Rangareddy Dist, Telangana State and bounded by: NORTH : Plot No.85 part. SOUTH : Road. EAST : Plot No.86. WEST : 30' Wide Road.
// BY ORDER OF THE HONOURABLE COURT //
Sd/- V.RAVI KUMAR
S.SWAPNA
Advocate
Flat No.503,Ace park view Apartment,Gayatrinagar, Saroornagar, Hyderabad - 500035
Cell: 9177377775

